విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 03 ఏప్రిల్ 2025
8 పేజీలు

సీబీఎన్ ఆలోచన సీబీజీ ప్లాంట్స్‌తో సాకారం

- ఐదేళ్లలో రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ప్రకాశం జిల్లాలో పేదరికాన్ని రూపుమాపాలి
- కనిగిరి ప్రాంతంలో 50సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు
- త్వరలో కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన
- మంత్రి నారా లోకేష్ వెల్లడి
- కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు భూమిపూజ



-విశాలాంధ్ర, పీసీపల్లి 2లో

మానవత్వం చాటిన ఎమ్మెల్యే వేగేశన

- ఇరువురి చిన్నారులను అమ్మేసిన కన్నతల్లి
- అక్కున చేర్చుకున్న నాయనమ్మ... ఆదరించిన ఎమ్మెల్యే వేగేశన
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజానీకం

విశాలాంధ్ర - బాపట్ల :
నవమోసాలు మోసిన జన్మనిచ్చిన తల్లి ఇరువురుని అమ్మేసింది.... బాగోగులు ఆలనా పాలనా చూసిన నాయనమ్మ అక్కున చేర్చుకుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కంటికి రెప్పలా కాపడుకుంటుంది. వయస్సు పైబడే కొద్ది వృద్ధాప్యంలోకి వెళతున్న వృద్ధురాలు చిన్నారులు భవిష్యత్తుపై బెంగ పెట్టుకుంది. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మకు చిన్నారుల విషయం నాయనమ్మ వివరించింది. దీంతో చలించిపోయిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఐదేళ్ల చిన్నారి పట్ల మానవత్వం చాటుకున్నారు. చిన్నారి పూర్తి బాధ్యతలు ఈ క్షణం నుంచే తాను తీసుకుంటున్నానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రకటించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తంమయింది. ఆదరించే వారు లేరు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లేదు. చిన్నాభిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని ఎమ్మెల్యే వేగేశన చూసి చలించి పోయారు. ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేశారు. బుధవారం ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడించి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని మిగతా 2 లో ...

మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు 4లో

12వ పీఆర్‌సీ ప్రక్రియను చేపట్టాలి

- 30శాతం ఐఆర్ మంజూరు చేయాలి
- సీపీఎస్, జీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి
- ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సభ్యులు మంజుల డిమాండ్

2లో

ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలి

- పట్టణ పురవీధుల్లో శాంతి ర్యాలీ
- విలియం బూత్ కాలేజీ నుంచి చీలు రోడ్డు వరకు నినాదాలు
- పాతబస్టాండ్ సెంటర్లో ధర్నా
- అధికారులకు వినతిపత్రం అందజేసిన క్రైస్తవ విశ్వాసులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :
క్రైస్తవ ప్రచారకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి బాధాకరం అని క్రైస్తవ సంఘాలు బాపట్లలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సంతాపం తెలియజేస్తూ సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతూ
పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షులు ఎఫ్‌డబ్ల్యూ కోల్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రవీణ్ పగడాల మృతిపై వెంటనే విచారణ చేపట్టాలని, వివాంట్ జస్టిస్ అని నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. విలియం బూత్ కాలేజీ నుంచి చీలురోడ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి భారీ ఎత్తున నినాదాలు చేశారు. వినతిపత్రం ఇచ్చేందుకు తహసీల్దారు కార్యాలయం వరకు చేరుకోగా తహశీల్ధారు లేకపోవటంతో పాత బస్టాండ్ కూడలిలో బైఠాయించి నినాదాలు చేశారు. క్రైస్తవులు ఐక్యత వర్థిల్లాలి.. ప్రవీణ్ ప్రగడాల మృతిపై పోలీసులు ప్రభుత్వం వాస్తవాలను బయట పెట్టాలని నినదించారు. యువత ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేశారు. క్రైస్తవులపై దాడులు ఆపాలని క్రీస్తు ఇతరులను ప్రేమించటమే భోదించారని ఆయన భోదనలు అనుగుణంగా పయనించటమే మా కర్తవ్యం మిగతా 2 లో ...

12వ పీఆర్సీ ప్రక్రియ చేపట్టాలి

- ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సభ్యులు మంజుల డిమాండ్
- విజయవంతంగా ఫ్యాప్టో నిరసన

విశాలాంధ్ర -ఒంగోలు : 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సభ్యులు మంజుల డిమాండ్ చేశారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య అధ్యక్షత వహించారు. మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరుగుతుందన్నారు. ఇప్పటికీ 11 సార్లు వేతన సవరణ జరిగింది. 11వ వేతన సవరణ ముగిసి 21 నెలల అయినప్పటికీ 12వ వేత వేతన సవరణ కమిషన్ వేయకపోవడం ఉద్యోగులలో నిరాశ నెలకొందన్నారు. 30శాతం ఐఆర్ ప్రకటించి 12వ వేతన సవరణ కమిషన్ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్ఎండి రఫీ, ఫ్యాప్టో ప్రకాశం జిల్లా నాయకులు వి.మాధవరావు, డి.జయరావు, వై.వెంకట్రావు, ఎస్.కె.అబ్దుల్ హై.విజనార్దన్ రెడ్డి, బి.వెంకట్రావు, రాష్ట్ర సంఘ బాధ్యులు కే.శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసులు, పి.వెంకట్రావు, జీవీకే కీర్తి పాల్గొన్నారు.

పామూరు పోలీస్ స్టేషన్ను ఎస్పీ ఏఆర్ దామోదర్ తనిఖీ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ బుధవారం రాత్రి తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం మహిళా పోలీస్ లకువ్ శక్తీ యాప్, పని విధానాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రమును ప్రారంభించారు. శక్తీ టీమ్కు, 108కు ద్విచక్ర వాహనంను అందజేసారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, జూదం, ఆన్లైన్ గేమ్లకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరామన్నారు. కార్యక్రమంలో సీఐ ఎం భీమా నాయక్, ఎస్సై టి కిషోర్ బాబు పాల్గొన్నారు.

6వ తరగతి, ఇంటర్మీడియట్కు దరఖాస్తులు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం కేజీబీవీ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల మార్చి 22వ తేది నుండి ఏప్రిల్ 11వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడునని ఇందుకు గాను డ్రాపౌట్స్, అనాథలు, సింగిల్ పేరెంట్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీపీఎల్ వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని, వీటిని భర్తీ చేసిన అనంతరం 7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేస్తామన్నారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే వేగేశన

(మొదటిపేజీ తరువాయి)

కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితిపై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఆ పాపతో మాట్లాడించారు. ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘశ్రీతో పాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసిందన్నారు. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుందన్నారు. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయిందన్నారు. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది.

సీబీఎన్ ఆలోచన సీబీజీ ప్లాంట్స్‌తో సాకారం

- మంత్రి నారా లోకేష్ వెల్లడి
- కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్కు భూమిపూజ

విశాలాంధ్ర - పీసీపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబాబు నాయుడు చెప్పిన పీ-4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్కు బుధవారం మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్దఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు రూ 15 వేలు రైతుల భూములకు రూ 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుందని ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయని నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ ఆప్యాయత నేను మర్చిపోలేను ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం అన్నారు.

సిబిజి హబ్గా మారనున్న కనిగిరి : ఆంధ్రప్రదేశ్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చిందని ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోందన్నారు. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చిందని తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు. ప్రకాశం అనంతపురం చిత్తూరు కడప జిల్లాలలో 5 లక్షల ఎకరాల భీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను రిలయన్స్ మొదటి సిబిజి ప్లాంట్ కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించామని కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సిబిజి ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయన్నారు.

ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంది : ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం ప్రేమ ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే ప్రేమ ఎక్కువే ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుందని 2014 లో రాష్ట్ర విభజన జరిగింది కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేసాం చిత్తూరు కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం ఉత్తరాంధ్రను ఐటి ఫార్మా హబ్గా తయారు చేసామన్నారు.

కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది నాపై చూపిన ప్రేమ అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్లో అవసరమైన నిధులిస్తాం ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం అన్నారు.

కనిగిరి నియోజకవర్గంలోనే 50ప్లాంట్లు : పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు అది గుర్తుపెట్టుకొని నేను గొట్టిపాటి మొదటి సిబిజి ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించామని రిలయన్స్ ఆధ్వర్యంలో మొదటి వంద సిబిజి ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించామని ఈ ప్రాంత రైతులు 50వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూమిలిస్తే ఇక్కడే 50ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అవిశ్రాంతంగా పనిచేశారని కనిగిరి ప్రజలకోసం ఆయన కష్టపడ్డారని ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్ ఆనం రాంనారాయణ రెడ్డి డోలా బాల వీరాంజనేయ స్వామి చీఫ్ సెక్రటరీ విజయానంద్ ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి కందుల నారాయణరెడ్డి బిఎన్ విజయకుమార్ ఇంటూరి నాగేశ్వరరావు ఎంఎం కొండయ్య ఏలూరి సాంబశివరావు కాకర్ల సురేష్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ యర్రగొండపాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. గత నెల 24వ తారీఖున పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి యావత్తు తెలుగు రాష్ట్రాల క్రైస్తవుల హృదయాలను చాలా గాయపరిచిందని ఇలా ఆకాల మృతి చెందడం వారి యొక్క మరణానికి అనేక రకాలైన కోణాలలో అనుమానాలు వ్యక్తపరుస్తున్నామన్నారు. ఈ నేపధ్యంలో సమగ్ర దర్యాప్తు ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేసి రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీలకు భద్రత చేకూర్చి సేవకులకు రక్షణ కల్పించాలని కోరారు. క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వీరి నిరసన కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు మద్దతు పలికారు. సువార్తికుడు పగడాల ప్రవీణ్ పై అసాంఘిక శక్తులు కావాలనే అసత్య కథనాలు చేస్తున్నాయని, మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా పగడాల ప్రవీణ్ మృతిపై అసత్య కథనాలు ప్రసారం దురదృష్టకరమన్నారు. శాంతియుతంగా ప్రార్థనలు చేసుకుంటూ సమాజం బాగుపడాలని కోరుకునే క్రైస్తవ లోకం పై ఈ విధమైన దాడులు చేయటం అన్యాయం అన్నారు.

పగడాల ప్రవీణ్ కు ఏదుర అలవాట్లు లేవని, కావాలనే ఆయనను తప్పుగా చిత్రీకరిస్తున్నారన్నారు. ఆయన మృతి ఒక మిస్టరీగా ఉందన్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత క్రైస్తవ లోకంపై దారుణమైన కుట్రలు జరుగుతున్నాయని వీటికి ముగింపు పలకాలని వారు కోరారు. వందలాది ఫేక్ వీడియోలు క్రైస్తవ లోకాన్ని తప్పుపడుతూ తమ మనో నిబ్బరాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని, వీటికన్నింటికీ దేవుడే సమాధానం చెబుతారన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించి నిజమైన దోషులను సమాజం ముందు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, సంఘ పెద్దలు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

దర్శిలో అన్న క్యాంటీన్‌కు నిధులు మంజూరు

మంత్రి లోకేష్‌కు గొట్టిపాటి లక్ష్మీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-దర్శి : కనిగిరి నియోజకవర్గంలోని దివాకరపల్లిలో బుధవారం సి బి జి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో ఐటి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ తో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్శిలో అన్నా క్యాంటీన్‌కు 61 లక్షలు నిధులు మంజూరు చేస్తూ నగర కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయడం పట్ల డాక్టర్ లక్ష్మీ లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దర్శిలో అన్నా క్యాంటీన్ కోసం డాక్టర్ లక్ష్మి అనేకసార్లు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు , మున్సిపల్ శాఖ మాత్యులు నారాయణ తో అనేక సార్లు కలిసి కోరడం జరిగింది. ఈ మేరకు అన్న క్యాంటీన్

నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడం ఆమె కు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గం కురిచేడు ప్రాంతంలో సిపిజి ప్లాంట్ ను కూడా మంజూరు చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి నారా లోకేష్ ని, విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ని కోరగా అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆమె వివరించారు. అదేవిధంగా డిగ్రీ కాలేజీ కి అవసరమైన శాశ్వత భవనాల ను నిర్మించుకునేందుకు అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని లోకేష్‌ని కోరడం ఆయన దానిపై కూడా సానుకూల త వ్యక్తం చేసినట్లు ఆమె వివరించారు. మన కూటమి ప్రభుత్వంలో 10 నెలల్లో ప్రజలకు కనీస అవసరాలు తీర్చే లక్ష్యంగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు మన పెద్దలు లోకేష్ ఇస్తున్న సంపూర్ణ సహకారానికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లాలోని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ నియోజకవర్గాలు ఇన్చార్జులు, కార్పొరేషన్ చైర్మన్ లు, జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ జిల్లా కలెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఏర్పాటుపై ఎంపీ మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కర్మాగారాలలో పనిచేస్తున్నపెక్కు ఉద్యోగ కార్మికుల కొరకు అన్ని వసతులతో ఇ.ఎస్.ఐ. వైద్యశాలను ఒంగోలులో ఏర్పాటుచేయుటకు ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి సుశ్రీ శోభ కరంద్లాజే సమాధానమిస్తూ ఒంగోలు జిల్లా కేంద్రంలో 30 పడకల ఇ.ఎస్.ఐ. వైద్యశాల ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్‌కు పంపినదని, నిభంధనల ప్రకారం, ప్రతిపాదించిన ప్రదేశంలో 30 పడకలు, 100 పడకల ఇ.ఎస్.ఐ. వైద్యశాల ఏర్పాటుకు - 25 కి.మీ వ్యాసార్ధంలో వరుసగా కనీసం 20,000, 50,000 ప్రస్తుత భీమా చేయబడిన జనాభా, ఇదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా కలిగి వుండాలని తెలిపారు. ఒంగోలు జనాభా 27,263 వుందని, ఐదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా 38,234 ఉంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

సమగ్ర దర్యాప్తుతోనే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం

యునైటెడ్ పాస్టర్స్ ఐక్య వేదిక డిమాండ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై లోతైన దర్యాప్తు జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని త్రిపురాంతకం పాస్టర్స్ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో శాంతియుత భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. రాజుపాలెం రింగ్ రోడ్డు నుండి ఇండియన్ పెట్రోల్ బంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వీ వాంట్ జస్టిస్, ప్రవీణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చెయ్యాలి, క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని అన్ని చర్చిల నుండి క్రైస్తవ పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవ సోదరులు, సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్స్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరంనకు బైక్ పై బయలుదేరిన

పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద రీతిలో మృతి చెందడం జరిగింది అన్నారు. దీనితో క్రిస్టియన్ లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేదిందన్నారు. ఆయన మృతిపై క్రైస్తవులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్న తరుణంలో ప్రభుత్వం వారు, పోలీస్ యంత్రంగం లోతైన దర్యాప్తును జరిపించాలని డిమాండ్ చేసారు. హత్య వెనుక దాగి ఉన్న దోషులను వెలికి తీసి కఠినంగా శిక్షించాలని కోరారు. ర్యాలీ అనంతరం మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు మెమోరాండం అందించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడి మోకాళ్ళ ప్రార్థన ఆచరించారు. ప్రవీణ్ కుమార్ కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజక వర్గ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సన్నెపాగు సుందర్ రాజు,త్రిపురాంతకం మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పల్లెపోగు జాన్ దగ్గన్, పాస్టర్ శామ్యూల్, లూథరన్ పాస్టర్ రవికిరణ్, ప్రశాంత్, అశోక్, సజీవ్ పాల్గొన్నారు.

సైడ్ కాలువలో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ముండ్లమూరు, తాళ్లూరు రోడ్డులో యువకుడు అదుపుతప్పి సైడ్ కాలువలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు స్థానికులు వివరాల మేరకు తాళ్లూరు మండలం విఠలాపురం గ్రామానికి చెందిన దాసరి మహేష్ బాబు(36) అనే యువకుడు చిన్నతనం నుండే మూర్ఛ వ్యాధితో బాధపడు తున్నాడు. కొన్నేళ్ల నుండి తన అన్న వద్ద మహేష్ బాబు

ఉంటున్నాడు. విఠలాపురం లో ఉంటున్న తన తల్లి వద్దకు వెళుతున్నానని చెప్పి బయలుదేరాడు. నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ముండ్లమూరు తాళ్లూరు ప్రధాన రహదారిలో శ్రీరామ్ డైరీ సమీపంలో మూత్ర విసర్జన కోసం సైడ్ కాలువ వద్దకు వెళ్లాడు. అదే సమయంలో మూర్ఛ రావడంతో అదుపుతప్పి సైడ్ కాలువలోని నీటి కుంటలో పడ్డాడు. మూడు రోజులు తర్వాత బుధవారం నీటి కుంటలోశవమై కనిపించాడు. ఆ మార్గంలో వెళుతున్న స్థానికులు మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న తల్లి రామలింగమ్మ మూడు రోజులుగా కొడుకు జాడ లేకపోవడంతో అనుమానంతో మృతదేహాన్ని పరిశీలించి తన కుమారుడిదేనని నిర్ధారణకు వచ్చింది. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ వై నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కనిగిరి నియోజకవర్గం పీసీ పల్లి మండలం దివాకర్ పల్లి లో రిలయన్స్ సి బి జి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి బుధవారం హాజరైన రాష్ట్ర విద్యా ఐ టి ఐ టి శాఖల మంత్రి నారా లోకేష్ బాబు ను హెలిప్యాడ్ వద్ద సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట బాపట్ల పార్లమెంట్ ముప్పవరపు వీరయ్య చౌదరి ఉన్నారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజును కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని శాసనసభ నందు బుధవారం బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పలురు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలోజిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి సంతనూతలపాడు బిజెపియువ నాయకులు దుంపా కోటిరెడ్డి ఉన్నారు.

ఫ్యాప్టో నిరసన

విశాలాంధ్ర-సీఎస్‌పురం: 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఒంగోలు లో జరిగిన నిరసన కార్యక్రమంలో సియస్‌పురం మండల ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్లు ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. 2003 డిఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింప చేయాలని, 176 నెలల డిఏ బకాయిలు, సరెండర్ లీవు బిల్లులు చెల్లించాలని, 5 సంవత్సరాల పాటు వేచి చూస్తున్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, 12వ పిఆర్‌సి ప్రక్రియ ను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీయస్‌పురం నాయకులు జెవిఎస్ ఆనంద్ బాబు, బత్తుల రవీంద్ర, డి సుబ్బ రాయుడు, పి మాలకొండయ్య, షేక్ హమ్మద్, నన్నపాని గాంధీ, ఖాజా రహంతుల్లా, యన్ గంగాధర్, మల్లికార్జున పాల్గొన్నారు.

రేపల్లె పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

RocNo: 399/2024/E1 Dt : 02-04-2025

రేపల్లె పురపాలక సంఘములో సాధారణ నిధుల నుండి 6 వర్క్‌లు, ఎస్.ఎఫ్.సి. గ్రాంట్ నుండి 1వర్క్ ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ ఫామ్‌పై టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబంధించిన వివరములు www.apeprocurment.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

ఎస్టిమేట్ విలువ	:	రూ. 26.87 లక్షలు
బిడ్ డాక్యూమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభం తేది	:	ది.02-04-2025 సా॥గం॥ 03.00ల నుండి
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేది	:	ది.09-04-2025 సా॥గం॥03.00ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేదీ	:	ది.09-04-2025 సా॥గం॥ 03.30ల వరకు
బిడ్ ఓపెన్ చేయు తేది	:	ది.09-04-2025 సా॥ గం॥ 03.40ల నుండి

సంప్రదించవలసిన చిరునామా : కమీషనర్, రేపల్లె పురపాలక సంఘము, రేపల్లె, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ నెం: 9849907936.

కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము

పాస్టర్స్, క్రైస్తవ మందిరాలపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : పాస్టర్స్, క్రైస్తవ మందిరాలపై జరుగుచున్న దాడులను అరికట్టాలని ఉభయ ప్రకాశం జిల్లా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ వేశపోగు బాలు డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా బుధవారం మండలంలోని ఐక్య పాస్టర్స్ ఫెడరేషన్, క్రైస్తవుల ఆధ్వర్యంలో బుధవారము స్థానిక సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై న్యాయ విచారణ చేసి, ప్రవీణ్ కుటుంబానికి న్యాయము చేయాలన్నారు. అనంతరము తహశీల్దార్ జితేంద్రకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ తోటకూరి పీటర్, ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య, పాస్టర్ శామ్యూల్ రామచంద్ర, పాస్టర్ వి. మహేష్ బాబు, పాస్టర్ జి.జోసెఫ్, టి.జాన్ విల్సన్, వేశపోగు భరణి, మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను వీక్షించిన పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శిలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరుగుతున్న 22వ ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్‌ని బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వీక్షించారు. ఈ సందర్భంగా కదిరి పార్థసారథి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని దూరప్రాంత క్రీడాకారులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె వి యన్ ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మెన్ ఇరగని చలపతి రావు,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,నున్నా నారాయణ,ఓబులేసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భైరవకోనను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ బుధవారం సీఎస్‌పురం పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా ఎస్పి దామోదర్ జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన, పర్యాటక కేంద్రమైన, శైవ క్షేత్రమైన భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎస్పి భైరవకోనలోని జలపాతాన్ని కాళభైరవేశ్వరస్వామిని, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవకోన దేవస్థానం అర్చకులు ఎస్పి దామోదర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. పూజారులు ఎస్‌పికి భైరవ కోనలోని ఆలయ విశిష్టత, శివలింగాల గురించి వివరించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసుల సమస్యల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు దామోదర్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డీఎస్పీ సాయియశ్వంత్, పామూరు సీఐ ఎం భీమానాయక్, సీఎస్ ఆర్ రాఘవేంద్ర, స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గరోజని దివాకరపల్లి సభలో పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సీబీజీ ప్లాంట్‌కు భూమి పూజ అనంతరం ఏర్పాటుచేసిన సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల సాధనలో కృషిచేసిన మంత్రి నారా లోకేష్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ విజయానంద్ రిలయన్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రిలయన్స్ తన మొదటి సీబీజీ ప్లాంట్ ను ప్రకాశం జిల్లాలో స్థాపించడం పట్ల సంతోషంగా ఉందని ఇందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ మరువలేనిదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేసిందని నేడు అనేకమంది పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూస్తున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషే కారణమన్నారు. ఇప్పటికే 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్నామని రెండొందల పెన్షన్ ను రూ 2 వేలు చేశాం జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టింది నేడు పెన్షన్ రూ 4వేలు చేయడం జరిగిందని త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ రానుందని ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి ఈ నెలలోనే నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు. దీపం-2 పథకం ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నామని విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తామన్నారు ప్రకాశం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని పెన్షన్లను ఇస్తున్నాం ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ30వేల కోట్లు ఖర్చుపెడుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని ఉచిత ఇసుకను అందిస్తున్నామని తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మే నెలలో అందిస్తామన్నారు మారుమూల ప్రాంతమైన కనిగిరికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్ తీసుకువచ్చారు. డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతోందని గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోందని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. నిరుపయోగ భూమిని ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో సీబీజీ ప్లాంట్‌ను పెట్టాలని రిలయన్స్ సంస్థను మంత్రి లోకేష్ కోరారని అడక్కుండానే మాకు వరం ఇచ్చారు. లోకేష్ కాబోయే ముఖ్యమంత్రి ఇలాంటి సంబరం చేసుకుంటామని ఊహించలేదు యువగళం పాదయాత్రలో ప్రజలు విశేష ఆదరణ చూపారని దానిని గుర్తుపెట్టుకుని సీబీజీ ప్లాంట్ ను మా ప్రాంతానికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు ఏపీ ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని గ్యాస్ ఉత్పత్తి కోసం కాకినాడలో ఇటీవల రిలయన్స్ సంస్థ రూ 40వేల కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగిందని దేశ ఇంధన భద్రత కోసం సీబీజీ ప్లాంట్ల నిర్మాణం మరో ముందడుగు ఏపీ వ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను నెలకొల్పుతామన్నారు. రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠి మాట్లాడుతూ ఇది మనందరం గర్వించాల్సిన విషయమని బయో ఫ్యూయల్ ఎకానమీలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని గత పదేళ్లలో బయో ఫ్యూయల్ మార్కెట్ శరవేగంగా వృద్ధి చెందుతోందన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు చీమకుర్తి విద్యార్థులు

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తి గపోటీలకు స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ హాకీ కోచ్ తెరిచేటి వెంకట్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు గుండా వెంకట సురేష్ కుమార్, ఆరికాటి సూర్య తేజ, నెల ఆరో తేదీ నుండి 9వ తేదీ వరకు సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ హాకీ టోర్నమెంట్ పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్సీ తిరుమలనాయుడిని కలసిన ప్రసాద్

విశాలాంధ్ర-పామూరు : ఎమ్మెల్సీగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన బి తిరుమల నాయుడును పామూరు పట్టణానికి చెందిన వాల్మీకి యువ నాయకుడు మానం ప్రసాద్ బుధవారం మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల నాయుడుని దృశ్యాలవతో ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేసి శుభాకాంక్షలు ప్రసాద్ తెలియజేశారు.

మహా లక్ష్మమ్మకు సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి ఏరియా సిపిఐ నాయకులు దివంగత మట్టా శరభారెడ్డి సతీమణి మట్టా మహాలక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా సమాచారం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మాదపాకుల రమేష్ బాబు, సిపిఐ సీనియర్ నాయకులు బోదాల వీరాంజనేయులు, ముండ్లమూరు మండల సిపిఐ కార్యదర్శి సుంకర అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ రామాంజి, సిపిఐ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు పరామర్శించారు. మారెళ్ళలోని ఆమె ఇంటికి వెళ్లి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కనిగిరి: నియోజకవర్గ పరిధిలోని పిసి పల్లి మండలం దివాకరపురం గ్రామంలో రిలయన్స్ ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, టౌన్ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా కనిగిరి ప్రాంతానికి విచ్చేసినప్పుడు ఇక్కడి సమస్యలు తెలుసుకున్నాను అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశం లభిస్తుందని తెలిపారు. పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు నాపై చూపిన ప్రేమానురాగాలను మర్చిపోలేనని వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును మన ప్రాంతంలో నిర్మించడానికి నారా లోకేష్ చాలా కృషి చేశారని. ఆయన కృషి ఫలితమే ఈ ప్రాజెక్టు వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి ప్రాంతంలో ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు. కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల ప్రకారం గత రెండు రోజులుగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్పి కాల్వలకు మరమ్మతులు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ఎన్ఎస్పి డివిజన్ పరిధిలోని కాలువల మరమ్మతులకు ఎస్డిఎఫ్ నుంచి 2.50 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఎన్ఎస్పి ఈఈ సతీష్ బుధవారం తెలిపారు.ఈ నిధులతో అద్దంకి, సంతమాగులూరు నియోజకవర్గాలలోని 12 కాలువలకు మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు.కాలువలకు నీటి సరఫరా ఆగిపోయాక ఏప్రిల్ రెండవ వారంలో పనులు మొదలు పెడతామన్నారు.

దివ్యాంగ పింఛన్‌దారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని అంధత్వం కలిగిన దివ్యాంగ పెన్షన్‌దారులకు 40 మందికి చీరాల ఏరియా వైద్యశాలలో గురు,శుక్రవారంలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సింగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగతంగా వారికి నోటీసులు అందించినట్లు తెలిపారు.దివ్యాంగులు వారికి కేటా యించిన సమయంలో ఆసుపత్రికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

ఆటిజం డే పై అవగాహన

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక సత్రం బడిలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో బుధవారం ఆటిజండే పై అవగాహన కార్యక్రమం జరిగింది. హెచ్ఎం రామారావు,ఉపాధ్యాయులు కొంగల శ్రీను మాట్లాడుతూ ఆటిజం అంటువ్యాధి కాదన్నారు.ఆటిజం ఉన్న పిల్లలను వేరుగా చూడకూడదన్నారు.దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

ఉపాధి పనులను బాధ్యతగా నిర్వహించాలి

విశాలాంధ్ర - అద్దంకి : పేద ప్రజలకు ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో చేపడుతున్న ఉపాధి హామీ పనులను అధికారులు,సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని డ్రామా పీడీ విజయలక్ష్మి అన్నారు. బుధవారం సంతమాగులూరు ఎంపీడీవో కార్యాలయంలో 2023-24 సంవత్సరంలో మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా జరిగిన ఉపాధి పనులను గుర్తించి లోటుపాట్లపై సిబ్బందిని పీడీ వివరణ కోరారు.మండలంలో జరిగిన ఉపాధి పనుల పట్ల పీడి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిర్మయి,ఏపీ డి.కోటయ్య నాయక్,ఏపీవో శోభన్,ఎస్ఆర్పి చిరంజీవి, ఏపీవో బాలు నాయక్,సోషల్ ఆడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర బుధవారం తెలి పారు. పట్టణంలో పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇళ్ల తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మున్సిపాలిటీకి సహకరించాలన్నారు.

పారా లీగల్ వలంటీర్లు

చట్టాలపై అవగాహన కల్పించాలి

పారా లీగల్ వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : కక్షిదారులకు పారా లీగల్ వాలంటీర్లు నిస్వార్ధంగా సేవలందిస్తూ చట్టాలపై అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రేపల్లె న్యాయస్థానం ప్రాంగణంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సర్వీసెస్ వారి సూచనల మేరకు రేపల్లె న్యాయ సేవ అధికార సంస్థ పరిధిలో న్యాయస్థానానికి, కక్షిదారులకు వారధిగా పనిచేసేందుకు ప్రజలను న్యాయ సహాయం అందించేందుకు వీలుగా వారిని చైతన్యవంతులుగా చేసేందుకు న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పారా లీగల్ వాలంటీర్లను జిల్లా జడ్జి పార్ధసారధి ఎంపిక చేశామని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు.పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపికైన వారిలో సిహెచ్. నాగమల్లేశ్వరరావు,రాచాబత్తుని శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్,డాక్టర్ ఆలా మోషే,సామాజిక కార్యకర్తలు ఎం.నాగమల్లేశ్వరరావు,ఎం.చిన్న యానాదిరావులు రేపల్లె మండలం న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపిక చేస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రధాన న్యాయమూర్తి పార్ధసారథి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం రేపల్లె కోర్టు హాలులో జరిగిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి లీగల్ వాలంటీర్లకు నియామ పత్రాలు అందజేశారు.నిస్వార్ధంగా సేవలందించి ఉచిత న్యాయ సహాయం ప్రజల వద్దకు చేరువయ్యే విధంగా ప్రజలను చైతన్యవంతులు చేయాలని పారా లీగల్ దిశా నిర్దేశం చేశారు.

సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

అనగాని శివప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద అర్జీలు స్వీకరించి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం అని టిడిపి రేపల్లె నియోజకవర్గ నాయకులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేయవచ్చునని, ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారులతో చర్చించగలమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు,కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు,వెనిగళ్ల శివ సుబ్రహ్మణ్యం,సూర్య రాజు,ధర్మతేజ,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రీ సర్వేపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం, ఉత్తర్వులు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు రీ సర్వేపై మండలంలో యనమదల,పోలూరు గ్రామాలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కే.రవికుమార్ తెలిపారు.పోలూరు గ్రామంలో ఉదయం 9.30 గంటలకు గ్రామ సచివాలయం నుంచి, యనమదలలో 10.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని గ్రామంలోని రైతులు ర్యాలీలో పాల్గొనాలని తహసీల్దార్ కోరారు. డిప్యూటీ తహసీల్దార్ విష్ణు ప్రసాద్,వీఆర్వో సత్యనా రాయణ పాల్గొన్నారు.

'గొల్లా'కు అభినందనలు

విశాలాంధ్ర - పర్చూరు : విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకార సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన పర్చూరు నియోజకవర్గ యాదవ జేఏసీ కన్వీనర్ పాలేరు నాగరాజు గొల్ల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి యాదవుల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తానని నాగరాజు తెలిపారు.

రామారావును అభినందించిన సీఎంచంద్రబాబు

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యద్దనపూడి మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ గుదే తారక రామారావు,బూత్ ఇంచార్జ్ కొర టాల వంశీకృష్ణను అభినందించారు.గత ఎన్నికల్లో,మండల స్థాయిలో పార్టీ అప్పగించిన, బాధ్యతలను చేసినందున నియోజకవర్గం మొత్తం మీద మొదటి స్థానంను తారక రామారావు దక్కించుకున్నారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తారక రామారావును చంద్రబాబు నాయుడుకి పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేస్తారని,ప్రశంసించాడు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మండల టీడీపీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,వజ్జా సుబ్బరామయ్య,కర్లపూడి నారాయణ స్వామి,సింగ్ చంద్రశేఖర్,దొడ్డ అప్పారావు,దొడ్డ మహి శ్రీనివాస్,వంకాయలపాటి సుబ్బారావు, వరదబాబు,ఈరప్పనేని వాసు,దరువూరి వీరయ్య చౌదరి,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు,గుండు వీరశంకర్‌రావు,గుండు గోపికృష్ణ,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు,నర్రా చంద్రశేఖర్,సాధినేని రంగారావు,సాదినేని సుధీర్ తదితరులు అభినందించారు.

ఏపీఓ దేవయ్య సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి కార్యాలయంలో ఏపీఓగా పని చేసిన తగరం దేవయ్య సేవలు ఎనలేనివంటూ సిబ్బంది తెలిపారు. సిబ్బంది మరియు మండల ప్రజలందరితో కలిసిపోయి పని చేసి సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్నారంటూ కొనియాడారు. దేవయ్య కురిచేడుకు, టీవీలు తోట నాయక్ దర్శి, హనుమానాయక్ తాళ్లూరు, స్వర్ణకుమార్ దర్శి, లక్ష్మణరావు కురిచేడుకు బదిలీ కావటంతో వారిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్‌ల కమిటీ ఎన్నికలో మండల అధ్యక్షులుగా వల్లపునేని కేశవ, ఉపాధ్యక్షులు దయ్యాల బాలయ్య, కార్యదర్శి సత్యనారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

చౌక ధరల దుకాణంపై కేసు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని విఠల్ నగర్‌లో ఉన్న 0882019 చౌక ధరల దుకాణాన్ని బుధవారం మండల అధికారులు సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు దుకాణం లోని సరుకును పరిశీలించారు.పేదలకు పంపిణీ చేయవలసిన పిడిఎస్ బియ్యం 244.03 క్వింటాళ్లు, పంచదార 460 ప్యాకెట్లు,కందిపప్పు 418 ప్యాకెట్లు తక్కువగా ఉన్నట్లు గమనించారు.దుకాణం నిర్వహించే కె.ఝాన్సీపై 6 ఏ కేసు నమోదు చేశా రు.ఈ కార్యక్రమంలో చీరాల మండల తహశీల్దార్ కె.గోపీకృష్ణ,పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్ గీత, గ్రామ రెవెన్యూ అధికారులు పి.కళ్యాణ్,సత్యం,సిబ్బంది పాల్గొన్నారు.

కావూరుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితులైన కావూరు శ్రీనివాసరెడ్డిని టీడీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బాజీ ఎంపీటీసీ,(మాజీ) జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ పఠాన్,పఠాన్ కరీముల్లా,బాపట్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సైయాద్ రఫీ,దాస్,కర్లపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జానీ బాషా,కర్లపాలెం మండల ఐటీడీపీ నెంబర్ మేకల యిర్మియా,చంద్ర శేఖర్ రెడ్డి,సురేష్,పార్లి జానీ బాషా,కనగాలా సుభాని, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా షాలెంరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలో 33వ వార్డు చంగ్రాయుడుతోట వార్డు ప్రెసిడెంట్ ఐయినంపూడి షాలెంరాజు జన్మదినం సందర్భంగా పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చేతుల మీదగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు తానికొండ దయాబాబు,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అదే వంశీ,శీలం శ్రీనివాసరావు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ వ్యర్థాలు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని,అది మానవాళి ఆరోగ్యంపై విపరీత ప్రభావాన్ని చూపుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు.కొండుబొట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఐసిఏఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోతే నీటి కాలుష్యం,ఫలీకరణం,జీవ వైవిధ్యం క్షీణత వంటి విపరీత పరిణామాలు సంభవిస్తాయన్నారు.అందుకే వాటిని వృథా చేయకుండా కంపోస్టుగానూ,పశువుల మేతగానూ మార్చుకుంటే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఆర్థిక విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుశీల వ్యర్థాల నిర్వహణ ద్వారా సాగు ఖర్చును తగ్గించుకునే విధానాలను సూచించారు.సేద్య విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ వివిధ కంపోస్టు విధానాలు,వేస్ట్ డీకంపోజ్,బయోచార్ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశు పోషకులకు నట్టల నివారణ మందు,పాల దిగుబడికి కాల్షియం,ఎదకు రావడానికి మినరల్ మిక్చర్‌లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల పశు వైద్యాధికారి డాక్టర్ కె.విజయ్ ప్రకాష్,ఇతర బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దైవ కార్యక్రమాల్లో పక్షపాతం సిగ్గుచేటు

వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు

విశాలాంధ్ర - బాపట్ల : కూటమి పాలకులు దేవుని కార్యక్రమాలలో పక్షపాత ధోరణి చూపటం సిగ్గు చేటని వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు తీవ్రంగా విమర్శించారు.పట్టణంలోని భావనారాయణ స్వామి గుడి వద్ద బుధవారం వైఎస్ఆర్‌సీపీ నాయకులు విలేకరులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాపట్ల పట్టణం అభివృద్ధిలో,భావన్నారాయణ స్వామి ఆలయం అభివృద్ధిలో ,బాపట్ల జిల్లా సాధించటంలో ప్రధాన భూమిక పోషించిన ఏకైక వ్యక్తి మాజీ ఉప సభాపతి కోన రఘుపతి మాత్రమే అన్నారు. కానీ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోన రఘుపతిని విస్మరించి మాట్లాడటం తగదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.గత నాలుగు రోజులు క్రితం జరిగిన నూతన రథం తరలింపు సమయంలో అసలు రథాన్ని తయారు చేసిన రఘుపతి గురించి మాట్లాడకపోవటం,ఆయనను పిలవకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి సుమారు రూ. కోటిన్నర నిధులు తెచ్చి రథాన్ని తయారు చేయిస్తే తూర్పు సత్రం నుంచి రథం బజారుకు తీసుకురావడానికి కూటమి నాయకులకు పదినెలల సమయం పట్టిందన్నారు. గతంలో స్వామివారి గాలి గోపురం కూలిపోతే అధికారంలో ఉండి మంత్రి పదవులు అనుభవించిన వారివల్ల కాని పని రఘుపతి గాలి గోపురం కట్టి చూపించారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న రామానుజ కూటమికి అద్దె పది వేల రూ.10000 అది కూడా రాక పోతుంటే దానిని పునర్నిర్మించి అద్భుతంగా నెలకు సుమారు రూ. లక్ష రూపాయలు దేవస్థానంకు వచ్చేవిధంగా ఏర్పాటు చేసిన కోన రఘుపతిని మరచిపోతే చరిత్ర క్షమించదన్నారు.నరేంద్ర వర్మ మంచి చేసిన వ్యక్తి గురించి మంచి చేశాడు అని చెప్పలేక పోవటం నిజంగా విచారకరం అని వైసీపీ నాయకులు విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి,జిల్లా యువజన అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య,దివ్యాంగుల విభాగం, అధ్యక్షుడు చల్లా రామయ్య,బాపట్ల నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు జోగి రాజా,వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే కర్తవ్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా కర్తవ్యంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశ ప్రజా దర్బార్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. గత ఐదేళ్ళ ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు.తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారన్నారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు.పెన్షన్ల కోసం వృద్ధులు,వికలాంగులు,మహిళలు,ఉద్యోగాల కోసం యువత,విద్య,వైద్య సాయం కోసం సామాన్యులు,తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతంపై ధన్యవాదాలు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమ శిక్షణతో విజయ వంతం చేసిన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శుల కు,పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పగడవారిపాలెంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పగడవారి పాలెంకి చెందిన పగడం శ్రీనివాసరెడ్డి (46) సైకిల్ పై మంగళవారం రాత్రి కోటిరెడ్డి వారి పాలెం వెళ్లి వస్తుండగా పగడవారిపాలెం వద్ద వెనుక నుంచి వస్తున్న ఏపీ 39 ఎంఎల్ 4587 నెంబరు గల ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు.క్షతగాత్రున్ని వైద్య నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా బుధవారం ఉదయం మృతి చెందాడు. జరిగిన సంఘటనపై మృతుని కుమారుడు సాంబిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆరేపల్లి పంచాయితీ దోమవారిపాలెంలో జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దోమ రామాంజనేయరెడ్డి (42) తన పొలంలో పశువులకు మేత నిమిత్తం గడ్డి కోస్తుండగా గట్టు మీద ఉన్న విద్యుత్ వైర్‌ను గమనించకుండా ఏమరపాటుతో ఉండటంతో వైరు తెగి షాకు కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించారు. టీడీపీ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు,వేటపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు యర్ర శివ నాగమల్లేశ్వరి,జనసేన నాయకులు కారంపూడి పద్మిని, ఆర్కే నాయుడులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జీవనోపాధుల వార్షిక ప్రణాళిక సర్వేపై వివోఏలకు శిక్షణ

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం 2025-26 సంవత్సరానికి జీవనోపాదుల వార్షిక ప్రణాళిక సర్వేపై వివోఏలకు,ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఏపిఎం కోటేశ్వరరావు మాట్లాడుతూ వివోఏలు ప్రతి గ్రూపు మహిళ కుటుంబాన్ని సందర్శించి వారి వ్యక్తిగత సమాచారం,రుణాల,ఆదాయ వివరాలు,రాబోయే సంవత్సరంలో జీవనోపాదులకు ఎంత రుణం కోరుకుంటున్నారు వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. సిసిలు బ్రహ్మయ్య,విజయరాణి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట భూముల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రైతులు పంట భూములను రిజిస్ట్రేషన్లు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఒంగోలు వ్యవసాయ శాఖ సహాయ సహాయ సంచాలకులు బి రమేష్ పేర్కొన్నారు. స్థానిక మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు బుధవారం వ్యవసాయ శాఖ అధికారులకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది తో సమీక్ష సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతు వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ముందుగా భూ యజమానులు భూ రికార్డులు సరిగా ఉన్న రైతులను గుర్తించి ఇనాం భూములు మరియు డీకే పట్టా కలిగిన వారికి కూడా వెంటనే రైతు వారి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని తెలిపారు. పీఎం కిసాన్ సంబంధించిన ఈ కేవైసీ రైతు స్వతహాగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు పరిశీలించి వాటిని కూడా వాటిని పూర్తి చేయాలని సూచించారు.రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు పురుగు మందులు విత్తనాలు అన్ని రైతు సేవ కేంద్రాలకు ఎంత అవసరం అవుతుందో విషయంపై గ్రామ వ్యవసాయ సహాయకులతో తెలియజేయాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి పచ్చిరొట్ట పైరులైన జనుము జీలుగ పిల్లిపెసరను గ్రామాల

వారిగా ఎన్ని క్వింటాలు అవసరత ఉన్నదో త్వరగా తెలపాలన్నారు. జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనములను 50శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటకోత ప్రయోగాలు సకాలంలో జాగ్రత్తగా నిర్వహించి సకాలంలో ఫారం -1 ఫారం-2 లను త్వరగా సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు. సంతనూతలపాడు చీమకుర్తి మండలాల వ్యవసాయాధికారులు పావని డి వి భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్ వెంకటరావు కె.వి.సుబ్బారెడ్డి ,శివజ్యోతి గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

త్వరలో నల్లబర్లీ రైతుల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - యద్దనపూడి : నల్లబర్లి పొగాకు రైతుల సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.పర్చూరు నియోజకవర్గంలోని పెద్దగంజాం కొత్త గొల్లపాలెంలో పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నల్లబర్లి రైతులు పొగాకు కొనుగోలు లేక సరైన ధర లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఎమ్మెల్యే ఏలూరి సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోగా,అలాగే తక్కువ నీటిలభ్యతతో ఈ పంట సాగు అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి సీఎంకు వివరించారు.అలాగే ఇక్కడ పండిన నల్లబర్లి విదేశాలకు ఎగుమతి అవుతుందని అత్యధికంగా ఇంగ్లాండ్‌కు వెళ్ళుతుందని వివరించారు.ఎమ్మెల్యే ఏలూరి రైతుల సమస్యను వివరించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.రెండు మూడు రోజుల్లో ఆయా కంపెనీలతో సమీక్ష సమావేశం నిర్వహించి పంటను కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యను సీఎం దృష్టికి తీసుకుపోయినా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లు అమోదం మత స్వేచ్ఛను హరించటమే

- కైపు క్రిష్ణా రెడ్డి

విశాలాంధ్ర - తాళ్లూరు: వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం మత స్వేచ్ఛను హరించటమే అని అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి కైపు క్రిష్ణా రెడ్డి అన్నారు. ఇది మైనార్టీలను అణిచివేసే కుట్ర అని అన్నారు. ముస్లీం పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని అన్నారు. మైనార్టీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టిడిపి, జనసేన మద్దతు ఇవ్వటం దారుణమని అన్నారు. ఇది అత్యంత దారుణమని, సెక్యులర్ పార్టీల ముసుకు తొలగిందని అన్నారు. ముస్లీంలకు ఇఫ్తార్ విందును ఇచ్చి వక్ఫ్ ఆస్తులను కాపాడతామని చెప్పి మరోపక్క పార్లమెంట్లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం అన్నారు. ముస్లీం పోరాటానికి పూర్తి మద్దతు పలుకుతున్నట్లు చెప్పారు.

ప్రతిభ చాటిన రోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర - తాళ్లూరు: అమరావతి ఒలంపియాడ్ ఎడ్యుకేషన్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషన్ మ్యారిటిక్స్ పరీక్షలలో బొద్దికూరపాడుకు చెందిన పోలం రెడ్డి రోహిత్ రెడ్డి ప్రతిభ చాటారు. అమరావతి ఎడ్యుకేషన్ ఫౌండర్ డి లక్ష్మినారాయణ విద్యార్థికి సర్టిఫికేట్, మెమెంటో అందించారు. ప్రతిభ చాటిన విద్యార్థిని ఉపాధ్యా యులు, బంధు మిత్రులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లుల చెల్లింపుపై హర్షం

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు బకాయిలు చెల్లించటంపై ఏపీటీఎఫ్ తాళ్లూరు మండల శాఖ హర్షం వ్యక్తం చేసారు. పాఠశాలలకు విద్యుత్ బిల్లులు చెల్లించటం విద్యార్థుల అభ్యున్నతికి చక్కగా ఉపయోగపడుతుందని చెప్పారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర - సంతనూతలపాడు : పాఠశాలల విద్యార్థులకు సహాయ సహకరించటం అభినందనీయమని ఎస్ఐ ఏజెండ్ల అజయ్ బాబు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత ముల్లూరి గంగా ప్రసాద్ అందించిన భోజన ప్లేట్స్ గ్లాసులను సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు పంపిణీ చేశారు. సంతనూతలపాడులోని 9 అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు130 భోజన ప్లేట్స్ గ్లాసులను ట్రస్టు పర్యవేక్షణలో దాత ఎం ప్రసాద్ స్వచ్ఛందంగా అందించారు. ఈసేవ కార్యక్రమాన్ని సేవ సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకట రమణ పర్యవేక్షించారు. ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ చైర్మన్ ఎస్ వెంకట్ రమణ పర్యవేక్షణలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక ప్రక్క అన్నదాన వేడుకలను మరొక ప్రక్క సేవా కార్యక్రమాలను

నిర్వహిస్తున్నారు. గత 45 వారాల నుండి ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వర్గాలకు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి నాగలక్ష్మి ఆర్ పార్వతీ భాయ్ ట్రస్టు సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు ఎస్ మల్లారెడ్డి కే రమేష్ అంగన్వాడీ టీచర్లు మరియమ్మ నాగేంద్రమ్మ అరుణ కుమారి అంజమ్మ రాధా లక్ష్మి రమణమ్మ పద్మావతి ఆయాలు బొద్దు శంకర్ బాబు ఎన్ మాధవిలత మట్టా పోలిశెట్టి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో ఎస్ఎస్ఎన్ విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక మంగమూరు రోడ్డు లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీ లో గ్లోబల్‌వన్ సర్వీసెస్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ లో 14 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు, వారికి సంవత్సరానికి వేతనం రూ.1.8 నుండి 2.4 లక్షలు వార్షిక ప్యాకేజీ ని ఆ కంపెనీ వారు ఇవ్వనున్నట్లు కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి తెలియచేశారు. . ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం లో ఇప్పటివరకు మొత్తం 87 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలియచేసారు.ఇంకా ఆయన మాట్లాడుతూ కాలేజీ లో చేరి ఫైనల్ ఇయర్ లో ఉన్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించినట్లు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు సునీల్ కుమార్, అనిల్ కుమార్, సుభాని, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్ రెడ్డి, అధ్యాపక మరియు అధ్యాపకేతారా సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మంత్రి నారా లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రకాశం జిల్లా పిసిపల్లి మండలం దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర విద్య ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ ఏరియా వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా హెలిప్యాడ్ విఐపి రూట్ బందోబస్తు సభ వేదిక డ్రోన్ కెమెరాలతో చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పార్కింగ్ ప్రదేశాలను మరియు భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు మరియు భద్రతా ఏర్పాట్లు చేశారు.

నారా లోకేష్ పర్యటన విజయవంతంకావడంతో పోలీసు యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఒంగోలు: శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం దివీస్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలలో రూ.3.16 లక్షల వార్షిక కప్యాకేజీ తో మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ గోరంట్ల కవిత , ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్ పవిత్ర క్యాంపస్ ఇన్చార్జి ప్రతాప్, శంకర్ ,అధ్యాపక, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

స్పోర్ట్ అండ్ ఎన్‌సీసీ వార్షికోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వి.రామాంజనేయులు ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ ఎన్‌సీసీ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి ఎన్.సాంబశివరావు, కెనరా బ్యాంక్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ బి.సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఈ ఏడాదిలో 47 క్రీడాంశాలలో బాల బాలికలు పాల్గొని సాధించిన పతకాల గురించి పీడీ కె.నరసింహారావు వివరించారు. ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభించి ఏడాదికి 100 మందికి శిక్షణ ఇచ్చి ఏ సర్టిఫికెట్లు అందించామని, క్రీడలు మరియు ఎన్‌సీసీ ప్రగతిలో సహకరించి వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు కేర్ టేకర్ నరసింహారావు చెప్పారు. అనంతరం ముఖ్య అతిథులను, ఉపాధ్యాయులను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

బాపట్లలో 'మన వార్డు-మన ఎమ్మెల్యే'

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం,ప్రజల అభీష్టమే నా మార్గం అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బుధ వారం పట్టణంలోని 1వ వార్డులో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్ర మం భాగంగా పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరి శీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయా లని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు,డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పను లకు ఆదేశాలిచ్చారు.డ్రైనేజీ సమస్య లు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపు తున్నందున వెంటనే పరిష్క రించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు.

అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణా ళికతో ముందు కు వెళ్లాలని సూ చించారు.గునివిని గోపాల కృష్ణరెడ్డి పక్షవాతం వచ్చి బాధ పడుతున్న బాధితుడ్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000లు ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్య క్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమ న్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీ నివాసరెడ్డి, మందపాటి ఆంథ్రెయ ,సోమాల ప్రసాద్,బీరం మరియమ్మ,చెన్నుపాటి హైమావతి, రమాదేవి,నజ్జు, అధికారులు, టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు కార్య కర్తలకు తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్టూరు రామాలయంలో రాములు వారి విగ్రహాలు,కలశ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరులోని ఈశాన్య రామాలయంలో నేడు రాములు వారి విగ్రహాలు,కలశం పునర్ ప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు.గత కొన్నేళ్లుగా రామాల యంలో పూజాధికాలు జరగకపోవడంతో కొంత మంది భక్తులు మరల రామాలయానికి పూర్వవైభవం తీసుకురావాలని,దేవాలయంలో నిత్య పూజలు జరిగే విధంగా ఉండాలని కోరుకుంటూ ఆలయంలో పూర్తి మరమ్మత్తు పనులు చేపట్టారు.1944లో నిర్మించిన రామాలయంలో కొంతకాలంగా పూజలు నిలిచి పోయాయి.దీంతో కొంతమంది భక్తులు ఆర్థిక సహకారంతో గుడి మరమ్మతులను పూర్తి చేశారు. గతంలో గుడి పైభాగాన ఉన్న కలశాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకెళ్లారు.ప్రస్తుతం భక్తులు కొత్తగా కలశాన్ని తయారు చేయించారు.గురువారం రాముల వారి విగ్రహాలు,కలశ ప్రతిష్ఠ జరగనుంది. ఈ నెల 11 వతేదీన శుక్రవారం ఒంటిమిట్ట రామాలయంలో కల్యాణం జరిగేరోజున ఈ రామాలయంలో స్వామి వారి కళ్యా ణం నిర్వహిస్తామని తెలిపారు. నిర్వాణ బాధ్యతలను రాయుడు మధు,రాయుడు రామాంజ నేయులు,పుట్టా అయ్యప్ప స్వామి,కమ్మ కేశవయ్య,వజ్జా సుబ్బారావు తదితరులు నిర్వహిస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య కేంద్ర సిబ్బంది చిత్తశు ద్ధితో పనిచేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు.బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు కావలసిన సదుపాయాలు, అభి వృద్ధికి కావలసిన నిధుల సమీకరణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు విస్తృతపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సంద ర్భంగా నూతనంగా ఎంపికైన అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టిపాటి నరహరి ప్రసాద్,వేల్పుల రవి ప్రసాద్‌లచే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జరీనా పర్వీన్,గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ,తహసీల్దార్ సుశీల,టిడిపి నాయకులు జె.విజయ్‌బాబు,ఆరోగ్య కేంద్రం వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా గ్రామాలను అభివృద్ధిపైన ఉన్న నడిపిస్తామని రేపల్లె టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ గ్రాంట్ ద్వారా విడుదలైన 12లక్షల నిధులతో రేపల్లె రూరల్ మండలం తుమ్మల గ్రామంలో బుధవారం రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.మారుమూల గ్రామాలకు ప్రయాణం చేయాలంటే రోడ్లు లేక గుంతల మయంతో వాహనదారులు అనేక సమస్యలకు గురయ్యారని,తాగునీరు కొరత లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని శివప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీ ధరరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు రేపల్లె సురేష్,ధర్మ తేజ,తాడిపర్తి మల్లికార్జునరావు, చన్ను నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధి కల్పన నైపుణ్యాలపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని జీవరసాయన శాస్త్ర విభాగంలో భాగంగా ఈపురుపాలెం గ్రామంలో ఐసిఏఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా ఎస్సి స్వయం ఉపాధి కల్పన నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు హస్తకళ నైపుణ్యం గురించి తెలుసుకొని స్వయం ఉపాధి కల్పించుకోవాలని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమానికి జీవ రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సంధ్య సమన్వయ కర్తగా వ్యవహరించారు.ఈపురుపాలెం గ్రామ సభ్యులైన కార్యంపూడి సుబ్బారావు హ్యాండ్ పెయింటింగ్ ను ఏ విధంగా వేయాలి అనేది ప్రదర్శన ద్వారా చూపించడం జరిగిందన్నారు.అదే విధంగా కార్యంపూడి శ్రీనివాసరావు స్క్రీన్ ప్రింటింగ్‌ను ఎలా ఉపయోగించాలో మహిళలకు తెలియపరిచారు.ఈ హ్యాండ్ పెయింటింగ్‌ను మహిళల తమ స్వహస్తాలతో వేసి శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. హేమ,డాక్టర్ కె. సుశీల,డాక్టర్ ఎం.సువర్ణలత, మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

- రాష్ట్ర భూపరిపాలన ఆదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూపరిపాలన అదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలన అదనపు కమిషనర్ జిల్లా కలెక్టర్లతో భూముల రీసర్వే,నీటి పన్ను వసూలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల రీ సర్వేని ప్రభుత్వం విధించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సంబంధించి సాగునీటి పన్ను వసూలు చేయడానికి చర్యలుతీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూఅధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్రావారిపాలెంలో కోన ప్రీమియర్ లీగ్ ప్రారంభం

విశాలాంధ్ర - కర్లపాలెం : యువకులు క్రీడలను తమ జీవితంలో ప్రాముఖ్యమైన అంశంగా పెట్టుకుని వాటిలో అధికంగా రాణించాలని కర్లపాలెం మండల వైసీపీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు తెలి పారు.మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో కోన ప్రీమియర్ లీగ్ పదవ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు.మొదటి బహుమతిని కోన నిఖిల్,ద్వితీయ బహుమతిని మార్పు బెనర్జీ, తృతీయ బహుమతిని యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. వ్యక్తిగత బహుమ తులను నర్రా వెంకట సుబ్బారావు,మరక మాధవ గోపి,మరక రాజు,నర్ర గోపి అందిస్తున్నారు.మొదటి మ్యాచ్ ఎంవి రాజుపాలెం,పెద్ద పులుగువా రిపాలెం జట్ల మధ్య జరిగింది.అనంతరం వైసీపీ నాయకులు మార్పు బెనర్జీ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా మంచి క్రీడా స్ఫూర్తిని ప్రద ర్శించి క్రీడాకారులు అభినందనలు పొందాలన్నారు. దబ్బుకూటి పృథ్వీరాజ్, యల్లావుల వేణు,అక్కల వెంకయ్య స్వామి రెడ్డి నంగు రామకృష్ణారెడ్డి,నర్ర మణికంఠ,మరక బద్రి,అక్కల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యా యులకు రాబోయే మే నెలలో బదిలీలు జరుగుతుండటంతో,మండలంలోని మహిళా ఉపాధ్యాయినులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓలు,పుల్లెల సుబ్రహ్మణ్యే శ్వరరావు,చిలుకూరి గోపిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో టీచర్లు ఐకమత్యంగా ఉంటూ అందరికీ మార్గదర్శకంగా ఉంటున్నారని,విద్యాశాఖ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో పాఠ శాలలను మరింత బలోపేతం చేయాలని,పాఠశాలల్లో చేరికలు పెంచాల న్నారు.ఈ కార్యక్రమంలో అనూరాధ,శారద, రామతులసి,అనిల,శ్రీలక్ష్మి,లక్ష్మీ భవాని, రాణి,శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఆర్టీసీ బస్సు డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు,ఆర్టీసీ కార్మి కులు ఎర్ర రిబ్బన్లు దరించి నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఎన్ఎంయు కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రేపల్లె డిపో గ్యారేజీ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. యన్.వి సాగర్ రేపల్లె డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు.